JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 03-12-2025
Medchal - Malkajgiri । Wednesday 03-12-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 187 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 187 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## రాజ్ భవన్ కాదు లోక్ భవన్

### పీఎంవో కాదు ఇక సేవా తీర్థ్





జయభేరి, న్యూఢిల్లీ :

రాజ్ భవన్ పేర్లు మారుస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణలో కూడా అమలులోకి వచ్చింది. హోం మినిస్ట్రీ ఆదేశాల ప్రకారం, తెలంగాణ రాజ్ భవన్ను లోక్ భవన్గా, రాజ్ నివాస్ను లోక్ నివాస్గా మార్చారు. ఈ మార్పు, బ్రిటిష్ కాలోనియల్ కాలనికి సంబంధించిన రాజ్ పదాన్ని తొలగించి, ప్రజలకు దగ్గరగా ఉండే లోక్ అనే పేరుతో మార్చాలని నిర్ణయించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నవంబర్ 25, 2025న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు లేఖ రాసింది. ఈ లేఖలో, రాజ్ భవన్ , రాజ్ నివాస్ పేర్లు బ్రిటిష్ కాలోనియల్ కాలానికి చెందినవి అని, వాటిని లోక్ భవన్, లోక్ నివాస్ గా మార్చాలని సూచించారు. ఈ సూచన 2024లో జరిగిన గవర్నర్ల సమావేశంలో చర్చకు వచ్చింది. మోదీ ప్రభుత్వం ఈ మార్పును దేశంలోని కాలోనియల్ వారసత్వాన్ని తొలగించే ప్రక్రియలో భాగంగా చూస్తోంది. ఇప్పటికే రాజ్పథ్ను కర్తవ్య పథ్గా, అధికారిక కమ్యూనికేషన్లలో 'ఇండియా'కు బదులు 'భారత్' ఉపయోస్తున్నారు. బీటింగ్ రిట్రీట్ సెరిమోనీలో ఆంగ్ల గీతాలను తొలగించడం వంటి చర్యలు ఇందులో భాగమే.

## ఫుడ్, వాటర్, టాయ్ లెట్స్

### అన్నీ రష్యా నుంచే

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 2:



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు.. ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది.విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందుకోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు.పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్ 96300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్' అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే, ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని కూడా వెంట తీసుకువస్తారు. పర్యటనలో పుతిన్ ప్రయాణించే 'ఆరస్ సెనెట్' కారును కూడా రష్యా నుంచే తీసుకొస్తారు. ఈ కారు బుల్లెట్లు, గ్రెనేడ్లు, రసాయన దాడులను సైతం తట్టుకోగలదు. నాలుగు టైర్లు పంక్చర్ అయినా ఆగకుండా ప్రయాణించగలదు. ఇక ఆహారం విషయానికొస్తే, రష్యా నుంచి తెచ్చిన పదార్థాలను ప్రత్యేక చెఫ్‌లు వండుతారు. వండిన ఆహారాన్ని పుతిన్ తినే ముందు పరీక్షించడానికి ఒక మొబైల్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. బహిరంగ కార్యక్రమాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించే పుతిన్ చుట్టూ ఎల్లప్పుడూ నాలుగంచెల భద్రతా వలయం ఉంటుంది.




ఈ దేశం గర్వించదగ్గ నాయకుడు, ఆర్థిక వేత్త, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ గారి పేరుతో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని మంగళవారం కొత్తగూడెంలో ప్రారంభించాను. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ఐన ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ గారు. ఈ రోజు ఎర్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టి మనం రుణం తీర్చుకున్నాం. దేశంలోనే ఈ తరహా యూనివర్సిటీ ఇదొక్కటే కావడం తెలంగాణకు గర్వకారణం. ప్రజా ప్రభుత్వం యువత చదువు, నైపుణ్యం, ఉద్యోగం, ఉపాధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పడానికి ఈ యూనివర్సిటీ ప్రారంభించుకోవడం ఒక నిదర్శనం.

## ప్రజా ప్రభుత్వం యువతకు

# అధిక ప్రాధాన్యత

జయభేరి, హైదరాబాద్ :

దేశంలోనే మొట్టమొదటి భూ విజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో నెలకొల్పిన ఈ విశ్వవిద్యాలయానికి ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టారు.

కొత్తగూడెంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల కిందట తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష మొట్టమొదటగా పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతంలోనే పునాది పడిందన్న విషయాలను గుర్తుచేశారు. తెలంగాణ ఆకాంక్షను ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ నెరవేర్చిన నేపథ్యంలో యూనివర్సిటీకి వారి పేరు పెట్టినట్టు వివరించారు. దేశాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా నడిపించిన ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ని ప్రశంసించారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం విద్య, నీటి పారుదల రంగాలకు ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. జిల్లాలోని అపారమైన ఖనిజ సంపదను గుర్తించడంతో పాటు సింగరేణి లాంటి పేరొందిన సంస్థలున్న ప్రాంతంలో ఖనిజ సంపదను గుర్తించడంతో పాటు పరిశోధన కోసం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ DrMMSESUT ను ఇక్కడ నెలకొల్పామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదేండ్లుగా నిర్లక్ష్యానికి గురైన నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ జిల్లాను అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలన్న సంకల్పంతో విద్య, నీటి పారుదల రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

## జవహర్ నగర్ చెత్త డంపుతో అనేక వ్యాధులు

- స్థానికుల సమస్యలను పరిష్కరించాలి
- ఎంపి ఈటల

జయభేరి, మేడ్చల్ :



జవహర్ నగర్ డంప్ యార్డ్ ను ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారు. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గమని అయన అన్నారు. బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం ...మిగతాది 2 లో

## మొంథా తుపాను నష్టం

# రూ. 6,352 కోట్లు



- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్, అనిత భేటీ
- తుపాను నష్టంపై నివేదిక అందజేత

జయభేరి, న్యూఢిల్లీ:

ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో సంభవించిన మొంథా తుపాను కారణంగా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో అన్నిరంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో మంత్రి లోకేష్... హోం మంత్రి అనితతో కలిసి భేటీ అయ్యారు. మొంథా తుపాను నష్టంపై నివేదికను అందజేశారు. తుపాను కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. ...మిగతాది 2 లో



## హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం

- విచారణలో విస్తుపోయే నిజాలు

జయభేరి, శ్రీనగర్, డిసెంబర్ 2 :

దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తులో విస్మయానికి గురిచేసే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, సహ నిందితుడు ఫోన్‌లోని డ్రోన్ ఫోటోలు.. హమాస్ తరహా ఆయుధాల ఆధారాలను బయటపెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్.. తన ఫోన్‌లోని హమాస్ తరహా ...మిగతాది 2 లో

## హిల్ట్ భూములపై

# బీఆర్ఎస్ పోరాటం




జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 2:

రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగర పరిధిలో రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ'పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన 'నిజనిర్ధారణ బృందాలను' నియమించారు. దీనిలో భాగంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ ...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## హిల్ట్ భూములపై బీఆర్ఎస్ పోరాటం

టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల విలువైన భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తాయి. ఈ పర్యటనల్లో, పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేం చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాల డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. డిసెంబర్ 3, 4 తేదీలలో స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం BRS పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు వివిధ ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. క్లస్టర్ 1లో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించి స్కామ్ ఎలా జరుగుతుందో వివరించనున్నారు. క్లస్టర్ 2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్ 3కు సంబంధించి మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను సందర్శించి భూముల ధర, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలకు వివరిస్తారు. ముఖ్యంగా క్లస్టర్ 4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. మరోవైపు క్లస్టర్ 5లో తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్ 6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్ 7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి కాటేదాన్, హయత్ నగర్ లో పర్యటిస్తారు. చివరగా క్లస్టర్ 8లో మాజీ మంత్రి మహమూద్ అలీ, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

## జవహర్ నగర్ చెత్త డంపు..

నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. చెత్తలారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజల మీద ఆ చెత్తపడుతుంది. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. పేద ప్రజల రక్తం తాగుతుంది ఈ ప్రభుత్వం. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుంది. నేను ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదు అని హెచ్చరిస్తున్నాం. గతంలో ఇక్కడ ఎంపీగా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా. ఒకే దగ్గర చెత్త వేయవద్దు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయి. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## మొంథా తుపాను నష్టం రూ. 6,352 కోట్లు

మొంథా తుపాను వల్ల మొత్తం 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయి. అక్టోబర్ 28వ తేదీ రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో గాలులతో భారీవర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించింది. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3వేలు అందించాం. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి సరఫరా పునరుద్ధరణ వంటి పలు చర్యలను చేపట్టింది. తక్షణ సహాయం కింద రూ.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48కోట్ల మేర నష్టం వాటిల్లింది. మొత్తం రూ.6,356కోట్ల నష్టంలో NDRF మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం అర్హమైనవి. తీరప్రాంతం, డెల్టా ప్రాంతాల్లో నిరంతర వర్షపాతం, ఎక్కువ కాలం పంట నీట మునగటం కారణంగా వ్యవసాయ పంటలకు భారీగా నష్టం సంభవించింది. సుమారు 1.61 లక్షల హెక్టార్ల పంటలు (వరి, మక్కజొన్న, పత్తి, వేరుశనగ, కంది పప్పు, సిరిధాన్యాలు మొదలైనవి) దెబ్బతిన్నాయి. 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. ఉత్పత్తి నష్టాలు సుమారు 4.36లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. పంటలతోపాటు చెరువులు, కాలువలు, పుంత రోడ్లు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

సుమారు 6,250 హెక్టార్లలో (33% కంటే అధికం) - అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విపత్తు వల్ల తోటల మద్దతు నిర్మాణాలు ధ్వంసమై రైతులక జీవనోపాధి సవాళ్లను సృష్టించింది. తోటలకు అనుబంధ మౌలిక సదుపాయాలు - నర్సరీలు, షేడ్‌నెట్‌లు, వ్యవసాయ చెరువులు, నిల్వ గదులు, చిన్న నీటి వనరులు కూడా తీవ్రమైన నష్టాన్ని చవిచూశాయి. రాష్ట్ర ప్రభుత్వం సమయోచితంగా చర్యలు తీసుకుని, ప్రజల తరలింపు, సహాయ శిబిరాల నిర్వహణ, SDRF/NDRF బృందాల మోహరింపు, వివిధ శాఖల ద్వారా నష్టాల అంచనా వంటి చర్యలను వేగంగా అమలు చేసింది. ఈనెల 12వ తేదీన తాము సమర్పించిన నివేదికపై కేంద్రమంత్రుల బృందం (IMCT) ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన వారిలో హోం మంత్రి అనిత, రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఉన్నారు.

## హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం

ఆయుధ డ్రోన్ల వాడకానికి సంబంధించిన ఆధారాలను డిలీట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, జాతీయ దర్యాప్తు సంస్థ (NIA) డానిష్ ఫోన్ నుంచి డ్రోన్ ఫోటోలను స్వాధీనం చేసుకుంది. ఈ ఫోటోలు హమాస్ వాడే డ్రోన్ల తరహాలోనే ఉన్నాయని ఎన్ఐఏ గుర్తించింది. ఈ డ్రోన్ల ద్వారా పేలుళ్లకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. డానిష్ ఫోన్ నుంచి తొలగించిన ఫోల్డర్‌లో డ్రోన్లు, రాకెట్ లాంచర్లకు సంబంధించిన అనేక ఫోటోలు, వీడియోలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ యాప్‌లో కొన్ని విదేశీ నంబర్లు కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల అధునాతన డ్రోన్ల తయారీకి ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు గుర్తించింది. హమాస్ ఉపయోగించే గ్లైడింగ్ రాకెట్ల తరహా రాకెట్లను కూడా వీరు అధ్యయనం చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన సంగతి తెలిసిందే. ఇండొవింగ్స్ సీఈఓ పరాస్ జైన్ ప్రకారం.. ఈ రాకెట్లను ఉపరితలం నుంచి లేదా చేతితోనూ ప్రయోగించవచ్చు. 20 సెకన్లకు ఒకటి చొప్పున నిమిషంలో మూడు రాకెట్లను ప్రయోగించవచ్చని ఆయన తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా ఖాజీగండ్‌కు చెందిన డానిష్ అసలు పేరు జాసిర్ బిలాల్ వనీ. ఢిల్లీ పేలుడు వెనుక చురుకుగా వ్యవహరించి, ఉగ్రవాది డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి వ్యూహరచన చేసినట్టు ఎన్ఐఏ ప్రకటించింది. డ్రోన్ల మార్పిడిలో డానిష్ నిపుణుడు. ఉగ్రదాడులకు సాంకేతిక సహాయం అందించేలా డ్రోన్లను మార్పులు చేయడం, రాకెట్లను చేయడానికి ప్రయత్నించడం చేశాడని ఎన్ఐఏ తెలిపింది. డానిష్‌ను నవంబర్ 17న శ్రీనగర్‌లో ఎన్ఐఏ బృందం అరెస్టు చేసింది.

# కోనసీమ కొబ్బరి చెట్లు

# డిప్యూటీ సీఎం పవన్ కు తప్పని ఇక్కట్లు..!

**కోనసీమలో కొబ్బరి చెట్లకు ఏమైందబ్బా..!? పవన్ కళ్యాణ్ మనసులో మాట బయటపడింది... ఎంతైనా సినిమా హీరో తనం ఇంకా పోలేదనుకుంటా..!? పవన్ స్టార్ కదా ఎంతైనా... సినిమాలు వేరు? రాజకీయాలు వేరు? అని తెలియదేమో..!? కోనసీమలో కొబ్బరి చెట్లకు దిష్టి తగలడానికి తెలంగాణ వాళ్లట... గిదెట్లా..!?**



జయభేరి, హైదరాబాద్ :

తాజాగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోనసీమ పర్యటనలో భాగంగా కోనసీమ లోని కొబ్బరి చెట్లు పూర్తిగా ఎండిపోవడానికి చూసి ఆయన మనసులో మాట బయటకు వచ్చింది. గోదావరిలో పచ్చని పంటచేలతో పాటు కొబ్బరి చెట్లు కూడా ఉండే రోజులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉండేవి ఇప్పుడు తెలంగాణ విడిపోయిన తర్వాత కోనసీమ లోని కొబ్బరి చెట్లు పూర్తిగా మోడు బారిపోయాయి అని మాట్లాడుతూ తెలంగాణ వాళ్ల జిస్టి తగిలిందేమో అనే ఒక కామెంట్ చేయడంతో తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు ప్రభుత్వము దీనిపై ఘాటుగా విమర్శనాస్త్రాలు ఎక్కు పెట్టింది.. ఏకంగా సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ మాటలకు క్షమాపణ చెప్పకపోతే ఖచ్చితంగా తెలంగాణలో నీ సినిమాలు ఆడవు. ఒక మంత్రిగా చెబుతున్న అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చాడు... ఇక మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అందరం మంచిగా ఉండాలి అని కోరుకునే వాళ్లలో తెలంగాణ వాళ్ళము మేమే మొదలు. మీలాగా తెలంగాణ సంపదను దోచుకొని ఇవాళ స్టార్ గా ఎదిగి కలిసొచ్చిన అవకాశం మంచిగా ఉపయోగించుకోకుండా ఇలా నోటికి ఏది వస్తే అది మాట్లాడడం ఒక రాజకీయ నాయకుడికి ఉండాల్సిన లక్షణం కాదు. అయినా నువ్వు వెళ్లి సినిమాలు తీసుకోవడమే బెటర్ అన్నట్టుగా కామెంట్ ఘాటు విమర్శలు చేశారు..

**ఇంతకీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి ఏమైతుంది..!? ఎందుకు ఈ నోరు జారుడు...!?**

ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్లో తనకు సంబంధం లేని శాఖలను సైతం తలదూర్చి కామెంట్ చేయడం, పరిపాటిగా మారిపోతుంది. గతంలో ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రికి ఆయన సలహాలు ఇచ్చినట్టుగా మనం మీడియా కథనాల్లో చూసాం... ఇక ఇప్పుడు ఏకంగా తెలంగాణ వాళ్ళ జిష్టి తగిలిందో ఏమో గోదావరి జిల్లాలోని కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోయాయి. అంటూ ఆయన కామెంట్లు చేయడం తెలంగాణ ప్రజలను పూర్తిగా అవమానించినట్లే అవుతోంది.. ఇక ఈ దిశగా తెలంగాణలో రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో అంటే అధికార ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొడుతూ ఘాటుగా విమర్శలు ఎక్కు పెడుతున్నారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ మనసులో ఉన్న మాటలే ఇవాళ బయటపడ్డట్టుగా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. పవన్ కళ్యాణ్ సినిమా హీరో కావడం పిచ్చిగా తెలంగాణ ప్రజలు ఆయనకు అభిమానులుగా మారిపోయి తన ఏం చేస్తున్నారు కూడా పట్టించుకోకుండా ఉండేవాళ్లు ఇప్పుడు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆయన అభిమానించే వాళ్లే దిష్టి పెట్టారంట అనే విషయాన్ని ఆయన అభిమానులు ఒక్కసారి ఆలోచించాలి..

**రాజకీయ పార్టీ నాయకుడిగా మారిన తర్వాత పవన్ కళ్యాణ్ ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు..?**

జనసేన ని పవన్ కళ్యాణ్ ఒంటరి కాదు ఒక పార్టీ అధినేత అలాగే ప్రజల ఆమోదంతో విజయాన్ని దక్కించుకొని ఇవ్వాల ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు కొనసాగుతున్నారు. అలాంటి ఒక పెద్ద వ్యక్తి ఏం మాట్లాడాలి ఏం మాట్లాడొద్దు అనే విషయ పరిజ్ఞానం లేకుండా ఉన్నాడా? ఆయన ఏం మాట్లాడాలో ఏం మాట్లాడకూడదు అనే విషయాలు ఆయన వెనుక ఐఏఎస్ అధికారులు చెప్పి ఉండకపోవచ్చునా? ఇలా ఎన్నో సందేహాలు కలగక మానదు... నిజానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణలో ఉన్న వనరులు అన్ని వాడుకొని ఇవ్వాలా నటనలో తారాస్థాయికి చేరి ప్రజాసేవలో భాగంగా ఒక పార్టీని ఏర్పాటు చేసుకొని దాని ద్వారా ఆయన ఇవాళ ఒక ఉపముఖ్యమంత్రి అయ్యాడు అంటే అంత ఆశమాషి విషయం కాదు. అలాంటి వ్యక్తి ఇంకా సినిమా డైలాగులు చెప్పడం ఎంతవరకు సమంజసం.. కనీసం ఏం మాట్లాడాలో మాట్లాడకూడదు అన్న పరిజ్ఞానం లేకపోతే రాజకీయంలో ఇంకా పసిపిల్లవాడేనా? అనే సందేహం రాకమానదు! పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తే చూసి చప్పట్లు కొట్టి జనాలే ఇవాళ వాళ్ల ప్రాంతంలోని కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయి అంటే ఆ ప్రజల దిష్టే తగిలిందని ఈసడించుకునే నాయకుని ఏ అభిమానులు ఆదరిస్తారు? ఇన్నాళ్లుగా తెలంగాణ సంపదను విరివిగా భుజించి సంపాదించుకొని ఆస్తులు కూడగట్టుకుని ఇవాళ తెలంగాణ నే దిష్టి తగిలే ప్రజలు అనే అంతగా తెలంగాణ ప్రజల ఆయనకు ఏం ద్రోహం చేశారు? కచ్చితంగా ఇలాంటి విషయాలు ఆలోచించాలి! తెలంగాణ ప్రభుత్వం దీన్ని సీరియస్ గా తీసుకున్నప్పటికీ తెలంగాణ సీఎం ఈ విషయంపై మాట్లాడకపోవడం అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడకపోవడం విడ్డూరంగా కనిపిస్తుంది? చంద్రబాబు నాయుడు సీఎం పదవిలో ఉన్నప్పుడు ఎక్కువగా ఎవరిని మాట్లాడించేవాడు కాదు! కానీ ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఉన్నప్పటి నుంచి ఆయనకు పెద్ద తలనొప్పిగా మారుతూ వస్తోంది! ఆయన ఏం మాట్లాడినా పవన్ కళ్యాణ్ ఏం చేసినా ఒక కాంట్రవర్సీగా మారిపోయే తరుణంలో పవన్ కళ్యాణ్ మాట్లాడకపోవడమే మంచిది అనే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు అనుకుంటున్నాప్పటికీ చేసేది ఏమీ లేక మౌనంగా చూస్తున్నారు? మౌనంగా ఉండడం చంద్రబాబు నైజం కాదు? కచ్చితంగా చర్యలు తీసుకునే గుణం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సందర్భాల్లో ఆయన తన అడ్మినిస్ట్రేట్ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేసుకునేవారు. కానీ ఇవాళ ఆంధ్రప్రదేశ్లో ఏం జరుగుతోంది.



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

**కూటమి పార్టీలో అందరూ కుల పెద్దలేనా? ఎవరు ఏమన్నా సరే సీఎం చంద్రబాబు నాయుడు నోరు మూసుకొని కూర్చోవాల్సిందేనా? అన్న చందంగా ఆంధ్రప్రదేశ్లో రాజకీయాలు రోజుకు మలుపు తిరుగుతున్నాయి?**

ఆంధ్రాలో వర్షాలు తెలంగాణకు వస్తే తెలంగాణ ప్రజలు ఏమన్నా తిట్టారా? శాపనార్ధాలు పెట్టారా? నిజానికి ఆంధ్రప్రదేశ్లో వాతావరణం పరిస్థితులు మార్పు వల్ల వాయుగుండాలి మన ఆంధ్రప్రదేశ్కి వచ్చినప్పుడు తెలంగాణ ప్రజలు ఇది వాతావరణం వల్ల వస్తున్న వర్షాలు అని సర్ది చెప్పుకున్నారే కానీ ఇవి ఆంధ్ర వర్షాలు ఇది ఆంధ్రా రోగాలు అని ఏ రోజు తెలంగాణ ప్రజలు ఆంధ్రప్రదేశ్ మీద శాపనార్ధాలు పెట్టలేదు. అంతెందుకు మా తెలంగాణ మాకు కావాలని తెలంగాణ విద్యార్థులే బలిదానాలు చేసుకున్నారు తప్ప ఏ ఒక్క ఆంధ్రా నేతను గాని ప్రజలను గాని హింసించలేదు. అలాంటి మానవత్వం గల తెలంగాణ ప్రజలపై తెలంగాణ ప్రజలు జస్టిపెట్టారు అందుకే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోయాయి అని మాట్లాడిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మినిమం రాజకీయ పరిజ్ఞాత లేకుండా ఉన్నట్టుగా స్పష్టంగా అర్థమవుతుంది. అదేవిధంగా రాజకీయంలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరుచుకోవాలని కూడా కావచ్చు.. ఎందుకంటే ఒక ఉప ముఖ్యమంత్రిగా తన ఉనికిని తాను చాటుకోవడానికి ఒక అంశాన్ని తీసుకొని దానిపై ఘాటు వ్యాఖ్యలు చేయడం వల్ల రాజకీయాలు తన వైపు తిరిగి ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం వెనుక నుంచి వేరే పని చేసుకునేందుకు వీలుగా ఉండొచ్చు కూడా... ఆంధ్రప్రదేశ్లో ఎలాంటి రాజకీయాలు ఉన్నా తెలంగాణ ప్రజలకు ఏమి సంబంధం లేదు. వాళ్లు ఎన్ని కుంభకోణాలు చేసుకున్న ఎన్ని హత్యలు చేసుకున్నా ఏం చేసుకున్న తెలంగాణ ప్రజలు పట్టించుకోరు. అలాంటి తెలంగాణ ప్రజలపై ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కామెంట్ చేయడం నిజంగా అవివేకం... రాజకీయాల్లోకి ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ వచ్చాడు ఆ రోజు నుంచి తాను గెలుపు కోసం తహతహలాడుతూ అనేక కామెంట్లు చేసిన అప్పుడు బాగానే ఉంది కానీ గెలిచిన తర్వాత తాను ఏం మాట్లాడాలో ఏం మాట్లాడకూడదు అనే విషయాన్ని కూడా నేర్చుకోలేదు అని అంటే అతనికి రాజకీయ అనుభవం మాట్లాడే విషయ పరిజ్ఞానం కూడా లేదని స్పష్టం అవుతుంది...

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలు నిన్ను హీరోగా నిలబెట్టుకొని గుండెల్లో పెట్టుకున్న వాళ్లు.. తెలంగాణ ప్రజలు సినిమాలను చూస్తేనే నువ్వు హీరోగా ఇవ్వాలా తారాస్థాయికి చేరిన సంగతిని నువ్వు మరిచిపోయావేమో కానీ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు.. తెలంగాణ ప్రజలు ప్రేమనే పంచుతారు కానీ దిష్టి తగిలేంతగా వాళ్లు మీ ఆస్తులను మీ పాలను అసలు పట్టించుకోరు... ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఒక మాట మాట్లాడేటప్పుడు నీ స్థాయిని బట్టి మాట్లాడడం నేర్చుకోవాలి.. ఒక ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ కామన్ మ్యాన్ గా మాట్లాడడం రాజకీయ అనుభవం లేదని పూర్తిగా అర్థమవుతుంది... నీ నడకలో నీ మాటలో నీ బాడీ లాంగ్వేజ్ లో సినిమా డైలాగులు అయితే వీలలు కొడతారు విజిల్లు వేస్తారు పైసలు కూడా చల్లుతారు అంతేగాని ఇలాంటి రాజకీయ చదరంగంలో ఇలాంటి కామెంట్లు చేస్తే పరిస్థితులు దారుణంగా ఉంటాయి ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పి తెలంగాణ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వానికి మరొకసారి క్షమాపణలు చెప్పాల్సిందే...

# హుస్నాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేస్తే చర్యలు తప్పవు
- త్వరలోనే హుస్నాబాద్ మున్సిపాల్టీ కి రింగ్ రోడ్డు మంజూరు
- మంత్రి పొన్నం ప్రభాకర్

జయభేరి, హుస్నాబాద్ :

మున్సిపాలిటీ లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, కమ్యూనిటీ హాల్ లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి. పనులు ప్రారంభించుకొని నెలలు గడుస్తున్న పూర్తి కాకపోవడం పై అసంతృప్తి. పెండింగ్ పనులు, పూర్తయిన పనులు, ప్రతిపాదనలు చేసే పనులపై అధ్యాయానికి త్రిసభ్య కమిటీ. మున్సిపాలిటీ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా నిలపడానికి అందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలో పెండింగ్ పనులు, పూర్తయిన పనులు ఇతర అంశాలపై హుస్నాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, కమ్యూనిటీ హాల్ లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, డివైడర్ ల మధ్య సెంట్రల్ లైటింగ్ మొక్కల, పెంపకం, జంక్షన్ ల సుందరీకరణ పనుల పురోగతి పై ఆరా తీశారు. పెండింగ్ పనుల ఆలస్యం పై మంత్రి పొన్నం ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ రోడ్ల పెండింగ్ పనులు డిసెంబర్ 31 లో పూర్తి చేయాలని గడువు విధించారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు మార్చ్ 31 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దేశ్వర ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు టెక్నికల్ ఇష్యూ లేకుండా సమస్య పరిష్కారం చేయాలన్నారు. పద్మశాలి, గౌడ, బంజారా, మైనార్టీ, వైశ్య, విశ్వ బ్రాహ్మణ, రెడ్డి, మున్నూరు కాపు, రజక, యాదవ కమ్యూనిటీ హాల్ లో పెండింగ్ లో ఉన్నాయని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం కావాల్సి ఉందని వాటి పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలో పూర్తయిన పనులు, ఇంకా పెండింగ్ లో ఉన్న పనులు, ప్రతిపాదనలు చేయాల్సిన వాటిపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో మున్సిపల్ అధికారితో పాటు, రెవెన్యూ శాఖ నుండి ఒకరు, ఆర్ అండ్ బి నుండి ఒకరు ఉంటారు. ఈ కమిటీ డిసెంబర్ 15 లోపు ఇచ్చే నివేదిక ద్వారా భవిష్యత్ లో చేయాల్సిన పనులు ఇంకా పెండింగ్ పనులు వేగవంతం చేయవచ్చని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. మల్లె చెట్టు నుండి ఎల్లమ్మ చెరువు రోడ్డు పనులు ప్రారంభం కావాల్సి ఉందని తెలిపారు. హైవే మీద డివైడర్ల మీద సెంట్రల్ లైటింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డివైడర్ల పై చెట్లు, జంక్షన్ ల వద్ద విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నెహ్రూ విగ్రహం వద్ద ఎత్తు పెంచి ఎత్తైన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేసి అందులో ఇన్నోవేటివ్ గేమ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హుస్నాబాద్ లో ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉన్న పూల మొక్కలు నాటాలని సూచించారు. గతంలో భారీ వర్షాలు టౌన్ ముంపుకు గురయ్యేదని ఈసారి అంత భారీ వర్షం కురిసిన పట్టణంలో వచ్చిన నీరు వచ్చినట్టు వెళ్లేలా తీసుకున్న చర్యల ద్వారా ముంపుకు గురికాలేదని సిబ్బందిని అభినందించారు. స్టేడియం లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు .పల్లె చెరువు బ్యూటిఫికేషన్ పూర్తి చేసి వాకింగ్ ట్రాక్, అలంకరణ మొక్కలు నాటాలని తెలిపారు. త్వరలోనే హుస్నాబాద్ మున్సిపాల్టీ కి రింగ్ రోడ్డు మంజూరు అవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బయో మైనింగ్ మిషన్ల ద్వారా చెత్త నియంత్రణ

- **బయో మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి**

**జయభేరి, వరంగల్ :**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ రాంపూర్ మున్సిపల్ డంపింగ్ యాడ్ సమీపంలో నూతనంగా బయో మైనింగ్ ప్రాజెక్టును మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... మడికొండ డంపింగ్ యార్డు అంశంపై తాను అసెంబ్లీలో ప్రసంగించానని, హైదరాబాద్ నగరం నుండి ఓరుగల్లుకు వస్తుంటే ముఖద్వారం మడికొండ అని, డంపింగ్ యార్డ్ తో చాలాసార్లు ఫాగ్ మాత్రమే కనిపించేదని, డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు అనేకమార్లు ధర్నాలు చేశారని, తనకు వినతి పత్రాలు అందజేశారని, బయో మైనింగ్ మిషన్ల ద్వారా చెత్త నియంత్రణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని, ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం మాట్లాడారని, డంపింగ్ యార్డ్ వల్ల ఫామ్ అయ్యే ఫాగ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయని, డంపింగ్ యార్డ్ సమస్య గుది బండగా మారిందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.వరంగల్ నగర సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరమైన ఓరుగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, మామునూరు ఎయిర్ పోర్టు, స్పోర్ట్స్ స్కూల్, ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఓరుగల్లులో జరుగుతున్నాయని, ఓరుగల్లు ప్రజలు ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి 1/3 నిధులు కేటాయించాలని, విలీన గ్రామాలు వేగంగా ఎక్స్పాండ్ అవుతూ అభివృద్ధి చెందుతున్నాయని, విలీన గ్రామాల నుండి అధికంగా రెవెన్యూ, క్యాంపు డ్యూటీ మున్సిపల్ కార్పొరేషన్ కు వస్తుందని, వెళ్లిన గ్రామాల అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే ఊరుకోనని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో నష్టపోయిన ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యటించి బాధితులకు అండగా నిలిచారని, ఇండ్లలోకి నీరు చేరిన వారికి 15 వేల రూపాయలు, రేషన్ అందించామని, మేము నాయకులుగా కాదు ప్రజా సేవకులుగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ హైడ్రా మాదిరిగానే వరంగల్లో వైడ్రా తీసుకువస్తే ఆక్రమణకు గురైన చెరువులు, నాళాలు తొలగిపోయి వరంగల్ నగరం సేఫ్ గా ఉంటుందని, వైడ్రా తీసుకురావాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. హైడ్రాపై కొంతమంది నేతలు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మలేదని, అసత్య ప్రచారాలు చేసే వారి చెంప చెల్లుమనిపించారని, BRS పార్టీ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు మడికొండ గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**జయభేరి, కాప్రా :**

కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి శివ నగర్ లో 90 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్నో యేండ్ల నుండి తమ కాలనీ కి రోడ్డు లేక నరక యాతన పడుతున్నాం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయం అని వారు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, కాలనీ వాసులు BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి



**జయభేరి, రేగొండ :**

రేగొండ మండలం, జూబ్లీనగర్ గ్రామ వాస్తవ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తరుణ్ యాదవ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవి, శ్రీనివాస్, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 02 :**



షాద్ నగర్ వివిధ ప్రభుత్వ పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్ పంపిణీ చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గాంధీనగర్ కాలనీ ఎడెడ్ జియాన్ స్కూల్ స్కూల్లో, సులేమాన్ కాలనీలోని, ఆర్టీసీ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో షాద్ నగర్ దాతల సహకారంతో 25వేల నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా వివిధ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత పదవుల్లో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏడేడ్ జియాన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో ఆర్య వైశ్య సంఘాలు ముందు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎయిడెడ్ జియాన్ స్కూల్ సుధాకర్ రెడ్డి, హెడ్మాస్టర్ సత్యనారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేందర్, చంద్రయ్య, వీ. రజిత, లక్ష్మీదేవమ్మ, మాధవాచారి, వనజ, ధనలక్ష్మి, యోగా గురువు గవ్వయ్య, అసిస్టెంట్ యోగ గురువు కరుణాకర్, బుక్స్ కమిటీ చైర్మన్ ఫరూక్నగర్ మండలం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, కో చైర్మన్ ఫరూక్నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళి, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ పలుపతి శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం కోశాధికారి సామాజిక కార్యకర్త నీల రవీందర్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ముద్దాయికి జీవిత ఖైదు

**జయభేరి, హయత్‌నగర్ :**

హయత్‌నగర్ పి.ఎస్ క్రైం నం. 102/2020, SC No. 478/2020 సెక్షన్స్ 366, 377 IPC, POCSO చట్టం సెక్షన్ 5 r/w 6 కేసులో మంగళవారం నేరాలకు గాను విచారణ పూర్తయ్యింది. ఈ కేసుపై తీర్పు ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు (Rape & POCSO కేసులు) న్యాయమూర్తి ఎం.కె. పద్మావతి ప్రకటించారు. ముద్దాయి తంగిరాల అంజి రెడ్డి (29), తండ్రి కోటి రెడ్డి, వృత్తి ఆటోనగర్ కోల్డ్ స్టోరేజ్‌లో లేబర్. నివాసం శ్రీనివాస హాస్పిటల్ వెనుక, కుమ్మరి బస్తీ, హయత్‌నగర్. స్థూల గ్రామం: చంద్రదాన (వి), తాలకొండపల్లి (మం), ఆర్.ఆర్ జిల్లా. న్యాయస్థానం ముద్దాయికి జీవిత ఖైదు శిక్షను విధించి, రూ. 25,000/ జరిమానా విధించింది. అలాగే బాధితురాలికి రూ. 5,00,000/ పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అధికారులు సమన్వయం, కృషి, నిరంతర పర్యవేక్షణ వలన కేసు విజయవంతమై ముద్దాయికి శిక్ష పడేలా చేయగలిగాం అని.. మహిళలు, చిన్నారులపై లైంగిక నేరాలు చేస్తున్న ఎవ్వరికైనా కఠినమైన శిక్ష అనివార్యం. బాలలపై నేరాలకు “పోక్సో చట్టం” ప్రకారం జీవిత ఖైదు వరకు శిక్ష పడుతుంది.ఇలాంటి ఘోర నేరాలు చేసే వారు చట్టం నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేరు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఇటువంటి నేరాలపై జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరిస్తుంది. మహిళలు, చిన్నారుల భద్రత మా అత్యున్నత ప్రాధాన్యత. ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు, తక్షణ అరెస్టులు, ఫాస్ట్ ట్రాక్ ట్రయల్ జరుగుతుంది అని పి. నాగరాజ్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, హయత్‌నగర్ పి.ఎస్ రాచకొండ కమిషనరేట్ తెలిపినారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 02:**

తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు నవంబర్ 30వ తేదీన యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ జూనియర్ సెలక్షన్స్ గర్ల్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ సిఇసి విద్యార్థులు ఆకుల పూజ, ఎయ్యాముల అంజలి, గుండెబోయిన భార్గవి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 2,3,4 తేదీల్లో నల్లగొండ జిల్లాలోని హాలియా మండలంలో జరుగు తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ బాలికల వసతి గృహంలో రగ్గుల పంపిణీ చేసిన రాంకీ ఫౌండేషన్

**జయభేరి, పరవాడ:**



విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రామ్ కీ ఫౌండేషన్ అమలు చేస్తున్న బ్రైట్ ఫ్యూచర్ ఇనీషియేటివ్ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహంలో బాలికలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో బాలికలను ఉద్దేశించి రాంకీ ఫౌండేషన్ అధికారి ఎర్రయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని వాళ్ళ శ్రమకు తగ్గ ఫలితాలు మీరు సాధించాలి అంటే టీవీలకు సెల్ ఫోన్లు లకు దూరంగా ఉండి నిబద్ధతతో పనిచేసినప్పుడు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని అన్నారు.
ప్రభుత్వ వసతి గృహంలో ఉండి చదివిన వారు సివిల్ సర్వీస్ డాక్టర్లు ఇంజనీర్లే కాకుండా అనేక ఉన్నత పదవులు చేపట్టిన వారు ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే శ్రీకాంత్ మాట్లాడుతూ పరవాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు , అంగన్వాడీలు, వసతి గృహాలకు రామ్ కీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా వివిధ వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే చలి నుండి పిల్లల రక్షణ కోసం రగ్గులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. హాస్టల్ వార్డెన్ సుజాత మాట్లాడుతూ గతంలో కూడా రామ్ కీ ఫౌండేషన్ వారు షెల్ఫులు, ఫ్యాన్లు, ట్యూబ్లైట్లు, దుప్పట్లు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం పిల్లల అవసరాలను గుర్తించి నెరవేర్చడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మరియు ఉమెన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## దేశంలో ఏడో ర్యాంక్


- **తెలంగాణలో మొదటి స్థానం**
- **ఉత్తమ పోలీస్ స్టేషన్గా మెరిసిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్**

**జయభేరి, మేడ్చల్ :**

దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ 7వ స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ పరిగణనలోకి తీసుకుంది. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, ఉత్తమ సీసీటీఎన్ఎస్ పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్కు చెందిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, శ్రీనాథ్ షామీర్పేట్ ఇన్స్పెక్టర్ ఏసీపీ పేట్ బషీరాబాద్ బాలగంగిరెడ్డి, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్తో పాటు సిబ్బందిని అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలి

- **మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్**




**జయభేరి, మేడ్చల్ :**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ప్రమాదాలు జరుగుతాయని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలో పౌరుల ప్రయోజనం కొరకు ఏర్పాటు చేయబడినవని వాహనదారులు, కాలినడకన వెళ్లే వారికి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు రూపొందించబడ్డాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మధుసూదన్ విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేందుకు ప్రొజెక్టర్ పై పలు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ పరశురాం, కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్, డైరెక్టర్ లు గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేరు వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య

**జయభేరి, మేడ్చల్:**



బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో ఉరేసుకుని విద్యార్థి మంజునాథ్(18) ఆత్మహత్య చేసుకొన్నాడు. ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మంజునాథ్ తన నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించి దర్యాప్తు చేస్తున్నరు. మరో ఘటనలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కాలేజీలో ఆత్మహత్య చేసుకుంది. బాచుపల్లి శ్రీ చైతన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వర్షిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది . మహబూబ్నగర్ జిల్లా మక్తల్ కు చెందిన వర్షిత (16) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.. హాస్టల్ నిర్వాహకుల సమాచారం తో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..వర్షిత మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.



## IHRCI భువనగిరి జిల్లా శాఖ అధ్యక్షుడిగా కుకటపు చంద్రశేఖర్

జయభేరి, భువనగిరి, డిసెంబర్ 02:

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ అధ్యక్షుడిగా భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సంఘం సేవకుడు కుకటపు చంద్రశేఖర్ గుప్తాను నియమించి హైదరాబాదులో జాతీయ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్, తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఉత్తమ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం పాటు ఐడి కార్డు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీగా బిజ్జాల శ్రీనివాస్ కూడా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన భువనగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను ఎల్లవేళలా సంస్థకు చెడు పేరు రాకుండా మంచి మార్గంలో పనిచేస్తానని అదే కాకుండా ప్రజాసేవకు అంకితమై తన వంతు కృషిచేసి ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా అక్కడ మేము ఉంటామని భువనగిరి జిల్లాలోని ihrci సంస్థకు మేలు చేస్తానని నా నియామకానికి సహకరించిన ihrci అగ్ర నాయకులు కటకం శ్రీనివాస్, కల్వ వీరేందర్, సరాఫ్ రజనీష్,తులసి గుప్తా, శ్రీకాంత్ గుప్తా, అయితా భాస్కర్, సామ శ్రీధర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.హెచ్.ఆర్.సి.ఐ కి సంబంధించిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట కిరాణా వర్తక సంఘం నూతన కార్యవర్గం

- అధ్యక్షుడిగా కోకల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ళ రమేశ్



జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 02:

యాదగిరిగుట్ట పట్టణంలోని ఉన్న కిరాణా వర్తక సంఘం సభ్యులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలను పరిష్కరించుట కొరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోకల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కూరెల్ల రమేష్,కోశాధికారిగా నంగునూరి బాలరాజు(భాను,) గౌరవ సలహాదారులుగా బెలిదే భాస్కర్, పోకల నాగరాజు, ఉపాధ్యక్షులుగా గార్లపాటి వెంకటేష్, పోకల కృష్ణ, తోట వెంకటేష్, గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులుగా బెలిదే సుభాష్,చిన్ని నాగేందర్, గౌటి లక్ష్మీ నరసింహా, రంగ శేఖర్,మర్యాల నరసింహా, బెలిదే బాలనరసింహ, బెజగం సురేష్, తోట శ్రీశైలం, సోషల్ మీడియా కన్వీనర్ పులిగిల్ల బాల్ నరేష్, గౌరవ సభ్యులుగా ఉదయ్, రాజు కుమార్, సతీష్, వీరేశం, నరసింహ, లోకేష్, శశికాంత్, అభీ, నాగరాజు, శ్రీనివాస్, బాల్ నర్సింహ, హరీష్‌తో పాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 02:

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం జరిగిన టీపీసీసీ కార్యకనిర్వహక సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నూతంగా నియమకమైన డీసీసీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు, కష్టపడి పని చేసి ఫలితం ఆశించకుండా ఉంటేనే తగిన గుర్తింపు వస్తుందని నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాటుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నటరాజన్ మీనాక్షి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలి



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం గిరిజా నగర్ తండాలో ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మహా ఇరుముడి, బోగ్ అన్న ప్రసాదం కార్యక్రమం లో హనుమాన్ మహా ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్, రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్. ఈ సందర్భంగా దేవాలయం లో స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిరిజనగర్ తండా స్వాముల ఇరుముడి, బోగ్ లో పాల్గొన్న స్వాములు గురుస్వామి నేనావత్ నాగార్జున నాయక్ శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు నేనావత్ శ్రీను, జబ్బర్ లాల్, వినోద్ కుమార్, సురేందర్, తిరుపతి, పాండు, నగేష్, నేనావత్ కళ్యాణ్ నాయక్, రమేష్ నాయక్, మొత్య నాయక్, శక్రు నాయక్, నిరంజన్, శ్రీను, నర్సింహా, జగన్, మోతిరాం, జైపాల్ నాయక్, రమేష్, శివ, శంకర్, అశోక్, రవి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు
- భవిష్యత్తులో గ్రామాలు బాగుపడాలన్నా అది మళ్ళీ కేసీఆర్ తోనే సాధ్యం
- కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వస్తున్నారు, 420 హామీలు ఇచ్చి మోసం చేసిన వారిని నిలదీయాలి



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేరడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రవీంద్ర కుమార్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది యాసంగి రైతుబంధు పడలేదు, 2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుంది అని ఆయన తెలిపారు.ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు అని ఆయన అన్నారు.ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఒకప్పుడు కరువు, వలసలకు నిలయమైన నేడు దేశానికి ఆదర్శంగా, రోల్ మోడల్ గా తీర్చిదిద్దింది కేసీఆర్ ఆ అభివృద్ధిని కాపాడుకోవాలనీ అన్నారు. భవిష్యత్తులో గ్రామాలు బాగుపడాలన్నా అది మళ్ళీ కేసీఆర్ తోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వస్తున్నారు అని, 420 హామీలు ఇచ్చి మోసం చేసిన వారిని నిలదీయాలి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి అని ఆయన తెలిపారు.పార్టీలో చేరిన వారిలో మైనం వెంకటయ్య, కూర ఇదయ్య, కూర ఎల్లయ్య, కుక్కల మల్లయ్య,కూరచిన యాదయ్య,గుడిపల్లి లింగయ్య,కూర అంజి, కూర రత్నాలు, కుక్కల వెంకటయ్య, కుక్కల మల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడత్య బాలు, బొమ్ము గోవిందు, పెద్దగోల అంజయ్య, వడిత్య హనుమంతు, కాట్రావత్ హనుమంతు, లాలు, అంజి, బొమ్మ గంగిరాజు, తదితరులు ఉన్నారు.




## నకిలీ పేపర్లతో స్థలాలు కబ్జా

జయభేరి, మేడ్చల్:

ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ పత్రాలు సృష్టించి అమాయక ప్రజల భూములు కబ్జా చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని శామీర్ పేట పోలీసులను బాధితులు ఆశ్రయించారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అంతయిపల్లి బిట్స్ కాలనీలో గత కొద్దిరోజులుగా నకిలీ పత్రాల ముఠా హల్చల్ చేస్తున్నారు. గతంలో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో 80 గజాల స్థలం కేటాయించి పట్టాలు అందజేశారు. పట్టాలు అందిన నిరుపేదలు ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారు. మరీ కొందరు ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో నిర్మాణం చేసుకోలేదు. ఇటీవల భూముల ధర పెరగడంతో ఆ స్థలాలలో ఇండ్లు లేకపోవడంతో నకిలీ పట్టా పేపర్లపై ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ పత్రాలు సృష్టించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. అసలైన లబ్దిదారులు వెళ్లి ప్రశ్నించడంతో వారిని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని శామీర్ పేట్ పోలీసులను బాధితులు ఆశ్రయించారు.

## అనుమానంతో భార్య హత్య

- ఆపై భర్త ఆత్మహత్య

జయభేరి, మెదక్:

టేక్మాల్ (మం) బర్దిపూర్ గ్రామంలో దారుణం జరిగింది. భార్య మంజుల(34) ను గొంతు నులిమి హత్య చేసిని భర్త శ్రీశైలం (37) తరువాత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఇతరులతో వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానంతో ఘాతుకానికి పాల్పడ్డని సమాచారం.

## తాగిన మైకంలో యువతి హల్ చల్

జయభేరి, కుత్బుల్లాపూర్:

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి షాపూర్ నగర్ చౌరస్తాలో ఓ యువతీ అర్ధరాత్రి హల్ చల్ చేసింది. అక్కడే అది గమనిస్తున్న ఓ సోషల్ వర్కర్ సాయి కృష్ణ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. తాగిన మైకంలో యువతి వాహనదారులకు చుక్కలు చూయించింది. రోడామేస్త్రి నగర్ కు చెందిన ఇందు గా గుర్తించి,యువతిని పోలీసులు తని 108 సాయంతో ఆసుపత్రికి తరలించారు.

## టెన్, ఎలెవన్ వైన్ షాప్లు సీజ్

జయభేరి, కూకట్ పల్లి:

కూకట్పల్లి భాగ్యనగర్ కాలనీలోని టెన్, ఎలెవన్ వైన్ షాప్లను అధికారులు సీజ్ చేసారు. స్థానికుల ఫిర్యాదులతో టౌన్ ప్లానింగ్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా సెల్లార్లలో మద్యం విక్రయాలు జరుగుతున్నట్టు గుర్తించారు. పోలీస్ బందోబస్తు మధ్య షాపులకు తాళాలు వేసారు. నిబంధనల ఉల్లంఘనపై యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నారు.

## చిన్నారిపై కుక్కల దాడి..

జయభేరి, రంగారెడ్డి:

హయత్ నగర్ లోనీ శివగంగ కాలనీ లో 7 ఏళ్ళ చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసాయి. ఆరు బయట ఆడుకుంటున్న బాలుడిపై దాదాపుగా 10కుక్కలు దాడి చేయటంతో నడుము.పిక్కలపై, చెవి మొత్తం ఊడిపోవటం జరిగింది.కాలనీ వాసులు వెంటనే స్పందించి బాలుడిని నల్లకుంట హాస్పిటల్ తరలించారు. నగరంలో చాలా చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికి జీహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవటం లేదని అగ్రహం వ్యక్తం చేసారు..

# అవకాశం ఇవ్వండి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా..

- అప్పుడు మాటిచ్చా! మద్యపానం నిషేధించా..
- ప్రజా సంక్షేమం కోసం మరోసారి ప్రజల కోసం పోటీ
- రాసుమల్లగూడ ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించండీ
- దశాబ్దాల రాజకీయ అనుభవంతో ప్రజలకు సేవ చేస్తా.
- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొడ్డి రంగయ్య



జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 02 :

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం రాసుమల్లగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దొడ్డి రంగయ్య బరిలో దిగారు. ఈ సందర్భంగా దొడ్డి రంగయ్య మాట్లాడుతూ; గ్రామ ప్రజలు ఇదివరకు గతంలో నేను చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి ఆశీర్వదించి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అన్నారు. దశాబ్దాల రాజకీయ అనుభవంతో ఇదివరకు మాజీ సర్పంచ్ గా తాను చేసిన అభివృద్ధి పనులు గ్రామంలో కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తాయని గతం కంటే ఇప్పుడు మరింత రెట్టింపుగా గ్రామాన్ని డిజిటల్ విలేజ్ గా తీర్చిదిద్దడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.

### నేను గెలిచిన తర్వాత గ్రామంలో మద్యపానం నిషేధించా..

గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామ ప్రజల ఆరోగ్యం యువత నైపుణ్యం కోసం ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. సంపూర్ణ మద్యపాన నిషేధానికి గ్రామస్తులు యువకులు, ప్రతి ఒక్కరు సహకరించారని అన్నారు. అన్ని రంగాల్లో తమ గ్రామం అత్యున్నత స్థానంలో ఉండాలనే ఏకైక లక్ష్యంతో పోటీలో మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని గ్రామ ప్రజలు యువకులు ప్రతి ఒక్కరూ తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజా సంక్షేమం కోసం నూతన ప్రణాళికలు అభివృద్ధి కోసం రచించి అన్ని విధాల ప్రజలందరికీ అండగా ఉంటానని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందరికీ అందేట్టుగా తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి ఒక్కరూ పంచాయతీ ఎన్నికల్లోరాసుమల్లగూడ సర్పంచ్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు...

## అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి పిలుపు




జయభేరి, పరవాడ:

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరుగుతున్న సందర్భంగా మంగళవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లి ఆటో స్టాండ్ లో ఆటో రిక్షా కార్మిక సంఘం ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. సిఐటియు ఏర్పడిన 55 ఏళ్ల అయ్యిన సందర్భంగా మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభ జయప్రదానికై కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ఆటో, రవాణా రంగ కార్మికుల,ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు రూప కల్పన జరుగుతుందని అన్నారు. ఎన్ టి పి సి, ఫార్మా, బ్రాండిక్స్, ఇండస్ట్రియల్ పార్క్ తదితర పారిశ్రామిక కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటల పెంపు వంటి అంశాలపై ఎప్పటికే పలు పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. అసంఘటిత రంగకార్మికులు, స్కీం వర్కర్స్ సమస్యలపై సిఐటియు నిరంతరంగా పోరాడుతుందని గని శెట్టి అన్నారు. ఈ మహాసభలు జయప్రదానికై అందరూ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాడు చీపురుపల్లి ఆటో స్టాండ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం తరలింపు

- కాలనీవాసుల సంబరాలు

జయభేరి, సికింద్రాబాద్:

మద్యం దుకాణం తరలించడంతో ఎట్టకేలకు తమ పోరాటం ఫలించిందని గురుమూర్తి కాలనీ వాసులు సంబరాలు జరుపుకున్నారు. ఈ పోరాటానికి మొదటి నుండి తమకు అండగా ఉన్నారని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పోరాటం ఫలించిన సందర్భంగా నేడు హార్మోని అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కాలనీ వాసులు సమావేశంలో పాల్గొన్న నీలిమ మాట్లాడుతూ మద్యం దుకాణం కారణంగా కాలనీ వాసులు అనేక అవస్థలు పడ్డారని తెలిపారు. ఎంతో ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతం త్రాగుబోతుల ఆగడాలతో అలజడికి లోనయ్యారని, మహిళలు, పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వృద్దులు, చివరకు పురుషులు కూడా బయటకు వెళ్లాలన్న, బయటకు వెళ్లి తిరిగి రావాలంటే అభద్రతా భావంలో జీవించారని తెలిపారు. ఎట్టకేలకు కాలనీ ప్రజల పోరాటం ఫలించిందని, ముఖ్యంగా ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మరియు ఎక్సైజ్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎట్టకేలకు మద్యం దుకాణం వేరే చోటికి తరలించడంతో ప్రజలు పూర్తి సంతోషంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. ఈ మద్యం దుకాణానికి వ్యతి రేఖంగా అనేక రూపాల్లో నిరసనలు తెలిపినప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేసారు.

# కల్తీనెయ్యి... పరకామణి..
# నెక్స్ట ఎవరంటూ తీవ్ర చర్చ

**జయభేరి, తిరుమల, డిసెంబర్ 2:**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కథ తెల్చే పనికి వేళయింది. కల్తీ నెయ్యి కేసు నిజాలు తేల్చే పనిలో ఉన్న సిట్ ఫైనల్ చార్జ్ షీట్ దాఖలు చేయబోతోంది. ఇప్పటికే 29 మంది నిందితులను కేసులో చేర్చి పలువురిని విచారించిన సిట్ 9 మందిని అరెస్టు చేసింది. మరికొద్ది మందిని నిందితులుగా చేర్చేందుకు మెమోలు దాఖలు చేసింది. అంతేకాకుండా.. గత ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్ గా, ఈఓలుగా పనిచేసిన వారిని విచారించింది. డెయిరీ యాజమాన్యాలను, నిందితులను జైలుకు పంపింది. ఇప్పుడు టిటిడి అధికారుల అరెస్టులకు సిద్ధం కావడం.. ఇన్వెస్టిగేషన్ స్పీడ్ అవ్వడంతో.. ఉద్యోగుల్లో భయాందోళనలకు కారణం అయ్యింది. నెక్స్ట ఎవరంటూ తీవ్ర చర్చ జరుగుతోంది.దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసు విచారణ తుది దశకు చేరుకుంది. NDDB కాఫ్ నివేదిక ఆధారంగా నెయ్యిలో కల్తీని గుర్తించిన టిటిడి శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న అభియోగాలు, ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేల్చే పనిలో ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తోంది. సీబీఐ నేతృత్వంలోని 5 మంది సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందం డిసెంబర్ 15 లోపు ఫైనల్ చార్జ్ షీట్ దాఖలు చేయాలని నిర్ణయించింది. సిట్‌లో సీబీఐ తరపున మురళి రాంబా కీలకంగా వ్యవహరిస్తుండగా సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్ పని పూర్తి చేస్తోంది. క్షేత్రస్థాయిలో దర్యాప్తు పూర్తి చేసిన సిట్ అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ కేంద్రంగా ఏడాదిగా విచారణ చేస్తోంది.ఇందులో భాగంగానే కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఉద్యోగుల్లో కల్తీ నెయ్యి కేసు భయం నెలకొంది. కేసులో A29 గా టీటీడీ ప్రొక్యూర్మెంట్ జీఎం గా పనిచేసిన సుబ్రహ్మణ్యం అరెస్ట్ కావడంతో



ఫియర్ పిక్స్ కు చేరుకుంది. ఇప్పటికే నిందితులుగా ఉన్న ఉద్యోగులను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని బావిస్తున్న పరిస్థితి వెంటాడుతోంది. అంతేకాకుండా.. పలువురిని విచారించే అవకాశం కూడా ఉన్నట్లు సమాచారం.. సుబ్రహ్మణ్యం రిమాండ్ రిపోర్టులో కల్తీ నెయ్యి సరఫరాపై సంచలన విషయాలు బయటపడ్డాయి. కల్తీ నెయ్యిని స్వచ్ఛమైన ఆవు నెయ్యిగా టీటీడీకి సరఫరా జరిగేలా సహకరించింది సుబ్రహ్మణ్యమే నని సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలే బాబా డయిరీ నుంచి రూ. లక్షల్లో లంచం, విలువైన కానుకలు సుబ్రహ్మణ్యం అందుకున్నట్లు సిట్ నిర్ధారణకొచ్చింది.బోలే బాబా, వైష్ణవి డయిరీలను తనిఖీ చేయడానికి వెళ్లిన అధికారులు విలువైన వస్తువులు, నగదు పొందినట్లు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసింది. కేసులో A24 గా ఉన్న చిన్నఅప్పన్నకు సహకరించి నెయ్యి సప్లై చేసిన కంపెనీలతో సుబ్రహ్మణ్యంతో పాటు మరికొందరు లాలూచీ పడినట్లు సిట్ గుర్తించింది. మైసూర్ ల్యాబ్ రిపోర్టును దాచి బోలే బాబా డయిరీ కి రెండు దఫాల్లో దాదాపు 1.20 లక్షల కిలోల దాకా నెయ్యి సరఫరాకు ఆర్డర్లను ఇవ్వడంలో సుబ్రహ్మణ్యం కీలకపాత్ర పోషించినట్లు సిట్ తెలిపింది. నెయ్యి సరఫరాకు సాంకేతికంగా అర్హత పొందిన సంస్థలకు లబ్ది చేకూర్చేలా టెండర్ల ప్రక్రియను నిర్వహించేలా అప్పటి టిటిడి ప్రొక్యూర్మెంట్ జిఎం సుబ్రహ్మణ్యం ప్రయత్నించినట్లు సిట్ పేర్కొంది.మరోవైపు కల్తీ నెయ్యి కేసు దర్యాప్తును ముగించే దశలో ఉన్న సిట్ టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాదులో, టీటీడీ మాజీ ఈఓ ధర్మారెడ్డిని తిరుపతిలో రెండు రోజులు పాటు విచారించింది. ఇలా కల్తీ నెయ్యి సరఫరా కేసులో అప్పటి పాలకమండలిని, అధికారులను, నెయ్యి సరఫరా చేసిన సంస్థల ప్రతినిధులను, సహకరించిన వారిని విచారించింది. అయితే టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో ఉద్యోగుల పాత్ర కూడా కీలకమని సిట్ విచారణలో తేరడంతో ఇప్పుడు కొందరు ఉద్యోగుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే A24 నుంచి A36 వరకు మరో 12 మంది నిందితులను కేసులో చేర్చేందుకు సిట్ సిద్ధమైంది. ఈ మేరకు నెల్లూరు కోర్టులో మెమో దాఖలు చేసింది. నిందితుల్లో 7 మంది టిటిడి ఉద్యోగులు తోపాటు 5మంది డయిరీ లకు చెందిన వారుగా పేర్కొన్న సిట్ అధికారులు.. 2019 నుంచి టిటిడి ప్రొక్యూర్మెంట్ జనరల్ మేనేజర్ లుగా, వేర్ హౌసింగ్, గోశాల డయిరీ ఉద్యోగులు గా పనిచేసిన వారిని నిందితులుగా తేల్చింది. డెయిరీ శాంపిల్స్ సేకరించి నిపుణుల నివేదిక ఇవ్వాలని 2022 మే నెలలో అప్పటి టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదేశించగా ఇదే అదునుగా అక్రమాలు జరిగినట్లు సిట్ భావిస్తోంది.. 2018 నుంచి 2024 వరకు నెయ్యి సరఫరా చేసిన డయిరీ ప్లాంట్ సందర్శించిన నిపుణులు కమిటీ నివేదికను, ల్యాబ్ రిపోర్టులను పక్కన పెట్టి ఇదే అవకాశంగా చేసుకుని కొందరు డయిరీ యాజమాన్యాల నుంచి ముడుపులు, కానుకలను పొందినట్లు సిట్ తేల్చింది. ఇలా కక్కుర్తి పడ్డ వారిలో నిపుణులు, టిటిడి ప్రొక్యూర్మెంట్ జీఎంలు, కొందరు ఉద్యోగులు ఉన్నట్లు సిట్ ఛార్జ్ షీట్ కూడా వేయబోతుండటం సంచలనంగా మారింది.

# పార్లమెంట్ ను కుదిపేసిన సంచార్ సాథీ

**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 2:**




భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్‌ను ప్రీఇన్‌స్టాల్ చేయాలని కేంద్రం వెలువరించిన ఉత్తర్వులపై దుమారం రేగుతోంది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఈ ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. తప్పనసరిగా ఫోన్‌లో ఉండాలనే ఆదేశాలు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ, వినియోగదారుల కదలికలపై నిఘా పెడుతుందని విమర్శించాయి. అయితే, అవసరం లేదనుకుంటే యాప్‌ను తొలగించుకోవచ్చని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు.' సంచార్ సాథీ ' అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీఇన్‌స్టాల్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేని ఆరోపిస్తున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో మంగళవారం తీవ్ర చర్చ జరిగింది. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు సభా కార్యక్రమాలను అడ్డుకోవడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకుంది. ఈ అంశంపై వాయిదా తీర్మానం పెట్టిన కాంగ్రెస్.. సంచార్ సాథీపై విస్తృత చర్చ జరపాలని డిమాండ్ చేసింది.ఫోన్ యూజర్ల కదలికలు, సందేశాలు, కాల్స్‌పై నిఘా పెడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇదొక డిస్టోపియన్ టూల్ అని దుయ్యబట్టారు. ప్రతి భారతీయుడిపైనా నిఘా పెట్టడమే కాకుండా వారి ఆర్థిక హక్కులపై దాడిగా వేణుగోపాల్ అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ అంశంపై రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఇది దారుణమైన పరిణామని, భవిష్యత్తుల్లో నియంతత్వాత్వానికి దారితీస్తుందని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ధ్వజమెత్తారు. ప్రజల గోప్యతను హరిస్తుందని దుయ్యబట్టారు. అలాగే, టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ కూడా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవసరం లేదనుకుంటే యూజర్లు సంచార్ సాథీ యాప్‌ను తొలగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 'దాన్ని యాక్టివేట్ చేయకండి (సంచార్ సాథీ). యాప్‌ను మీ ఫోన్‌లో ఉంచడం.. తొలగించడం అంతా మీ ఇష్టం. ఉదాహరణకు మీరు ఫోన్ కొన్నప్పుడు, చాలా యాప్‌లు ముందే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి.. గూగుల్ మ్యాప్స్ కూడా వస్తుంది.. గూగుల్ మ్యాప్స్‌ను వాడకూడదు అనుకుంటే దాన్ని తొలగించుకోవచ్చు' అని అన్నారు.ఆండ్రాయిడ్ ఫోన్ల నుంచి గూగుల్ మ్యాప్‌లను డిలీట్ చేయడం సాధ్యం కాదు. కానీ, దాన్ని డిసేబుల్ చేయవచ్చు. ఐఫోన్లలో మాత్రం గూగుల్ మ్యాప్స్‌ను పూర్తిగా డిలీట్ చేయొచ్చు. మంత్రి మాత్రం సంచార్ సాథీకి సంబంధించిన అపోహలను తొలగించడానికి తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. ''ఇది వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశం. ఇందులో ఏది తప్పనిసరి కాదు. ఇష్టం లేకుంటే మీరు రిజిస్టర్ చేసుకోవద్దు.. అది అలా డార్మెంట్‌గా ఉంటుంది. మీకు డిలీట్ చేయాలనిపిస్తే, డిలీట్ చేయండి. కానీ దేశంలోని ప్రతి వ్యక్తికి మోసాల నుంచి తమను రక్షించడానికి ఒక యాప్ ఉందని తెలియదు. అందుకే ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేయడం మా బాధ్యత' అని ఆయన కేంద్రం మార్గదర్శకాలపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# కేబినెట్ ప్రక్షాళన..
# శ్రీధర్ బాబుకు కీలక బాధ్యతలు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 2:**



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో పునర్వ్యవస్థీకరణ జరగబోతోంది. మరో వారం, పదిరోజుల్లో ఈ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో సుమారు నలుగురు లేదా ఐదుగురు మంత్రులను తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణలో ముఖ్యంగా కొత్త వారికి చోటు కల్పించడంతో పాటు, పార్టీ విధేయత, సామాజిక సమీకరణాలు కీలకంగా మారనున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఇటీవలే తిరిగి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలపై ఇది ప్రభావం చూపనుంది.ప్రస్తుత మంత్రుల్లో ఒకరైన జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి తప్పించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ స్థానంలో ఉత్తమ్ పద్మావతికి అవకాశంమంత్రి కొండా సురేఖను తప్పించి, ఆమె స్థానంలో మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కేంద్ర రాజకీయాలకు పంపి, ఏఐసిసిలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మంత్రి పొన్నం ప్రభాకర్ను తప్పించి, ఆయన స్థానంలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్కు మంత్రివర్గంలో చోటు కల్పించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. పొన్నం ప్రభాకర్‌ను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబును కీలకమైన హోంమంత్రిత్వ శాఖకు మార్చడంతో పాటు, రాష్ట్ర పీసీసీ చీఫ్ బాధ్యతలను కూడా అప్పగించే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు సమాచారం.ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని, వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




# వైన్ షాపు వద్దని మహిళల ఆందోళన

- మద్దతు పలికిన బీజేపీ నేతలు

**జయభేరి, ఖమ్మం :**

నగరంలోని 3 టౌన్ బొక్కలగడ్డ ప్రాంతంలో వైన్ షాప్ ముందు బిజెపి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఆందోళనకు దిగారు. మహిళల ఆందోళనకు బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు మద్దతు తెలిపారు. వైన్ షాప్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వాసుదేవరావుకు స్థానిక మహిళలు వివరించారు. వైన్ షాప్ ఉండటం వల్ల కనీసం రోడ్డు పై నడిచే పరిస్థితి లేదని మహిళలు వాపోయారు. వైన్ షాపు వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులకు, అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లామని స్థానిక మహిళలు తెలిపారు. సర్దు చెప్పేందుకు వచ్చిన పోలీసులకు సమస్యను వివరించారు. వైన్ షాపును ఇక్కడ తరలిస్తామని లిఖితపూర్వకమైన హామీ ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు. తక్షణమే బొక్కలు గడ్డ ప్రాంతంలో ఉన్న వైన్ షాప్ ను తరలించాలని డిమాండ్ చేసారుర. ఈ నేధ్యంలో ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు, స్థానికులకు, పోలీసులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఈ ఆందోళనలతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# నగరంలో మళ్లీ ఐటి అధికారుల సోదాలు

**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో మళ్ళీ ఐటీ అధికారుల సోదాలు జరిగాయి. ఈ సారి వూడ్ బ్రిడ్జి హోటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. ఇటీవల పిస్తా హౌస్, మెహెఫీల్, షా గౌస్ హోటల్లు, యజమానుల ఇల్లు, కార్యాలయాలల్లో ఐటీ అధికారులు తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు వూడ్ బ్రిడ్జి హోటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. షా గౌస్, పిస్తా హౌస్, మెహెఫీల్ యాజమానులకు వుడ్ బ్రిడ్జి యజమానులకు ఉన్న సంబంధాలుపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. బ్లాక్ మనీ తో పాటు పన్ను ఎగవేతకు పాల్పడిన వారిపై తనిఖీలు చేస్తున్నారు ఐటీ అధికారులు.



# కాంగ్రెస్, సీపీఐ పార్టీలమిత్ర పక్షాలు బలపరచిన అభ్యర్థి

**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలం చిత్రియాల కాంగ్రెస్, సీపీఐ పార్టీల మిత్ర పక్షాలు బలపరచిన చిత్రియాల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చాట్ల వెంకటయ్య S/o బాలయ్య ని అధికారికంగా ప్రకటించి అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు PACS చైర్మన్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీపీఐ మిత్ర పక్షాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# పోలీస్ కిష్టయ్యకి 16వ సంస్కరణ వర్ధంతి



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ సాధన మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకి 16వ సంస్మరణ వర్ధంతి దేవరకొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ఆధ్వర్యంలో దేవరకొండ కొండలరావు బంగ్లా ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, గౌరవ అధ్యక్షులు పంగ అజయ్, కోశాధికారి కొప్పెర శ్రీను, సహాయకార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు నీల వెంకటయ్య, ఫంగ శ్రీను, తోటిపల్లి రాంబాబు, ఏదుల విజయ్, మేకల యాదయ్య, జింకల రాములు, నీలం అంజయ్య, నీలం ఎంకన్న, చిన్న, చింతకాయల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

- స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్
- చింతపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి బారీ షాక్
- బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అండేకార్ అశోక్, మాజీ సర్పంచ్ నాదరి రమేష్, అండేకార్ వెంకటేష్
- స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అండేకార్ అశోక్, మాజీ సర్పంచ్ నాదరి రమేష్,అండేకార్ వెంకటేష్ తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయి అని ఆయన అన్నారు.రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల వద్దకు వెళ్లాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కుంభం శ్రీశైలం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల ప్రతినిధులతో పరవాడ పోలీస్ శాఖ ప్రత్యేక సమావేశం



**జయభేరి, పరవాడ:**


పరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు ఆధ్వర్యంలో మంగళవారం పరవాడ ప్రాంతంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఆధ్యాపకులు,యాజమాన్యంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పలు విద్యాసంస్థల్లో ఇటీవల చోటు చేసుకుంటున్న సంఘటనల నేపథ్యంలో దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల మరియు విద్యార్థినుల భద్రత పై చర్చించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పర్యవేక్షణ చర్యలపై సూచనలు అందించారు.అలాగే విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న తాజా సంఘటనలు మరియు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, విద్యార్థులు ముఖ్యంగా విద్యార్థినుల రక్షణ కోసం పాటించాల్సిన మార్గదర్శకాలు గురించి వివరించారు. రాబోయే డ్రగ్స్ ఎక్సపోజ్ కు సంబంధించిన థీమ్‌లు, ప్రిపరేషన్లుగంజాయి, మత్తు ద్రవ్యాలు మరియు వాటి హానికర ప్రభావాలపై అవగాహన, విద్యాసంస్థలు రోజువారీగా పాటించాల్సిన నివారణ చర్యలు, బాధ్యతలు గురించి ఈ సమావేశంలో చర్చలు నిర్వహించారు.ఈ సమావేశంలో పరవాడ మండల పరిధిలోని గల 25కు పైగా విద్యా సంస్థల హెడ్ మాస్టర్లు, వారి ప్రతినిధులు హాజరు అయ్యారు.




# అఖండ 2 సినిమా టికెట్ల ధరల పెంపు.. ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా వస్తున్న అఖండ 2 : తాండవం సినిమా టికెట్ల ధరలను పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100(జీఎస్టీతో కలిపి) పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది.
డిసెంబర్ 4వ తేదీన రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్యలో ప్రీమియర్ షోలకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ టికెట్ ధరను రూ.600 (జీఎస్టీతో కలిపి)గా నిర్ణయించారు. రోజుకు ఐదు షోలు నిర్వహించుకోవచ్చని తెలిపింది. పెంచిన ధరలు విడుదల తేదీ (డిసెంబర్ 5 ) నుంచి పది రోజుల పాటు అమల్లో ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# 'కాంతార' కామెంట్స్‌పై క్షమాపణలు



ఇటీవల జరిగిన గోవా చిత్రోత్సవంలో 'కాంతార' చిత్రం గురించి బాలీవుడ్ అగ్ర హీరో రణ్‌వీర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. 'కాంతార' చిత్రంలో కథానాయకుడు రిషబ్‌శెట్టి అభినయాన్ని ప్రశంసించిన రణ్‌వీర్.. 'ఆయన దెయ్యాన్ని ఆవాహనం చేసుకొని నటించే సన్నివేశాలు మరింత అద్భుతంగా అనిపించాయి' అన్నారు. అంతేకాకుండా సినిమాలో వచ్చే 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించి చూపించారు. అయితే అందులో వెకిలితనం కనిపించిందని, పవిత్రమైన పంజుర్లి దైవాన్ని.. దెయ్యం అంటూ మాట్లాడారని కన్నడ ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. హిందూ జనజాగృతి సమితి రణ్‌వీర్‌పై ఫిర్యాదు చేసింది. తాజాగా ఈ వివాదంపై రణ్‌వీర్‌సింగ్ క్షమాపణలు చెప్పారు. తనకు ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యం లేదని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'దేశంలోని ప్రతీ ప్రాంతం, సంప్రదాయంపై నాకు గొప్ప గౌరవం ఉంది. రిషబ్‌శెట్టి నటనను పొగుడుతూ నేను ఆయనలా చేసి చూపించాను. అలాంటి సన్నివేశాల్లో నటించడం చాలా కష్టం. ఎలాంటి పాత్రనైనా అద్భుతంగా పోషిస్తాడు కాబట్టే రిషబ్‌ని నేను చాలా ఇష్టపడతాను. నా మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమాపణలు తెలియజేస్తున్నా' అని రణ్‌వీర్‌సింగ్ పేర్కొన్నారు. దాంతో ఈ వివాదానికి తెరపడినట్లయింది.

# టీవీ చూడ్డానికి భయపడ్డా!




వ్యక్తిగత విషా సైతం అపహాస్యం చేస్తూ సోషల్‌మీడియా వేదికల్లో ట్రోలింగ్ చేసే ధోరణి పెరిగిపోతున్నదని, నేటి మీడియా సంస్కృతిలో నైతిక విలువలు పూర్తిగా కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేసింది కథానాయిక జాన్వీకపూర్. ఒకప్పుడు ప్రజల పట్ల సున్నితంగా, ఉదారంగా వ్యవహరించిన మీడియా నేడు టీఆర్‌పీలు, వ్యూస్ కోసం హుందాతనాన్ని కోల్పోతున్నదని పేర్కొంది. తన తల్లి మరణించిన సందర్భంలో తాను సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులపై వెకిలి కామెంట్లతో అపహాస్యం చేశారని జాన్వీకపూర్ చెప్పింది. 'అలాంటి కామెంట్ల వల్ల నా బాధ రెట్టింపయ్యింది. డిజిటల్ మీడియా ఉధృతిలో సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే జాడ్యం ఎక్కువైంది. కుటుంబ విషాదాలను కామెడీగా ప్రచారం చేస్తున్నారు. నా తొలి సినిమా ప్రచారంలో మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. ఆ రోజుల్ని ఇప్పటికీ మర్చిపోలేను. అమ్మ దూరమై దుఃఖంలో ఉన్న ఓ కూతురి మాటల్ని అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా? ధర్మేంద్ర మరణం విషయంలో కూడా కొందరు అలాగే ప్రవర్తించారు. అమ్మ మరణం మీద అసత్యాల్ని ప్రచారం చేశారు. ఆ టైంలో టీవీ చూడ్డానికి కూడా నేను భయపడ్డాను' అని జాన్వీకపూర్ చెప్పింది.

# కథల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటున్నా!



'ఇందులో నా పాత్ర చాలా ముఖ్యమైన సీక్వెన్స్‌లో కీలకంగా ఉంటుంది. స్టైలిష్‌గా ఉండే పాత్ర నాది. బాలకృష్ణ లాంటి లెజెండ్‌తో కలిసి నటించడం గొప్ప అనుభవం. ఈ సినిమా కోసం బోయపాటి అడిగినప్పుడు నిజంగా నా దగ్గర డేట్స్ లేవు. ఇలాంటి గొప్ప సినిమాను వదులుకోకూడదని డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని మరీ నటించాను' అని కథానాయిక సంయుక్త మీనన్ అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన పానిండియా డివోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం'. బ్లాక్‌బాస్టర్ 'అఖండ'కు సీక్వెల్‌గా బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం సంయుక్త మీనన్ విలేకరులతో ముచ్చటించింది. 'బోయపాటిది గ్రేట్ విజన్. అది మన ఇమాజినేషన్‌కి మించి ఉంటుంది. రీసెంట్‌గా కొన్ని సీన్స్ చూశాను. నిజంగా షాక్ అయ్యాను. అలా ఆయన మాత్రమే తీయగలరు. ఇందులో ఓ సాంగ్ చేయాలని, 'జాజికాయ' పాటను వినిపించినప్పుడు నిజంగా నెర్వస్ అయ్యాను. అంత మాస్ సాంగ్ నేనెప్పుడూ చేయలేదు. ఎలాగైనా బాగా చేయాలని రెండు రోజులు ప్రాక్టీస్ చేసి ఆ పాట చేశాను' అని సంయుక్త గుర్తుచేసుకున్నారు. బాలకృష్ణది ఫ్రెండ్లీ నేచర్ అనీ, ఆయన దర్శకుల హీరో అనీ, లార్డ్ శివకు ట్రిబ్యూట్‌లా సినిమా ఉంటుందని సంయుక్త మీనన్ తెలిపింది. ప్రస్తుతం తెలుగులో నాలుగు చిత్రాల్లో నటిస్తున్నానని, కథల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటున్నానని ఆమె పేర్కొంది.

# నచ్చకపోతే క్షమాపణలు చెబుతా!



శ్రీనందు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి శ్రీనందు, శ్యామ్‌సుందర్ రెడ్డి నిర్మాతలు. యామిని భాస్కర్ కథానాయికగా నటిస్తున్నది. ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో శ్రీనందు మాట్లాడుతూ 'ఈ సినిమాకు 'మీలాంటి యువకుడి కథ' అనే క్యాప్షన్ పెట్టాం. ఇప్పుడున్న యూత్‌కి కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇండస్ట్రీకొచ్చి 18ఏళ్లవుతున్నది. ఇప్పటివరకు నేను చేసిన ప్రతీ పాత్రకు న్యాయం చేశా. ఒకవేళ ఈ సినిమా మీకు నచ్చకపోతే ప్రెస్‌మీట్ పెట్టి మరీ క్షమాపణలు చెబుతాను. సినిమా ఫెయిల్ అయినా గెలిచే వరకు ప్రయత్నిస్తూనే ఉంటా' అన్నారు. నిర్మాత సురేష్‌బాబుకు ఈ సినిమా బాగా నచ్చిందని, వెంటనే ఆయన థియేట్రికల్ హక్కుల్ని తీసుకున్నారని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్‌సాయి, నిర్మాణం: స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్‌రోలింగ్ పిక్చర్స్, దర్శకత్వం: వరుణ్ రెడ్డి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**